ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
జనగామ
శనివారం 6 జనవరి 2024

పుట్టిన ఊరి రుణం తీర్చుకుంటా

- మంత్రినైనా మీ బిడ్డనే..
- సీతక్కకు స్వగ్రామంలో ఘన స్వాగతం
- పూలదండలు, శాలువాలతో సన్మానించిన జగ్గన్నపేట వాసులు



సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క



తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుంటున్న మంత్రి సీతక్క

ములుగు, జనవరి 5: తనకు జన్మనిచ్చి ఎదుగుదలకు ఊతమిచ్చిన జగ్గన్నపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేప ట్టిన తర్వాత తొలిసారి శుక్రవారం ములుగు మండలంలోని స్వగ్రామానికి వెళ్లారు. అభిమాన నాయకురాలికి గ్రామస్తులు ఎదురేగి స్వాగతం పలికారు. ఆరాధ్య దైవమైన పుట్టమల్లన్నను దర్శించుకున్న సీతక్క నేరుగా తన ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు సమ్మక్క-సమ్మయ్యల ఆశీర్వాదం తీసుకున్నారు. తన సోదరుడు సాంబయ్య సమాధిని సందర్శించి నివాళులు అర్పించారు. ఆతర్వాత గ్రామస్థు లు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో సీతక్క పాల్గొన్నారు. పూలమా లలు శాలువాలతో సీతక్కను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. చిన్ననాటి స్నేహితులు, ఆత్మీయులను సీతక్క పలకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తాను మంత్రిగా ఎదిగినా ఎప్పుడూ మీ ఆడబిడ్డనేనని అన్నారు. మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జగ్గన్నపేట గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. మూడుసార్లు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ములుగు నియోజకవర్గాన్ని ప్రగతిలో ముందువ రుసలో నిలబెడతానని, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతీ అర్హుడికి చేరువ చేస్తానని తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవం తంగా అమలు చేస్తానని, అన్నివర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కూచన రవళిరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, పార్టీ ములుగు మండల అధ్యక్షుడు ఎమ్డీ.చాంద్‌పాషా, జగ్గన్నపేట ఉపసర్పంచ్ సదానందం, నాయకులు నూనేటి శ్యామ్, అర్రెం వెంకన్న, ఇర్సవడ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 26,045 దరఖాస్తులు

జనగామ టౌన్, జనవరి 5: ప్రజా పాలన కార్యక్రమం జనగామ జిల్లాలో ఏడో రోజు ప్రశాంతంగా కొనసాగింది. శుక్రవారం జనగామ నియోజకవర్గంలో 11452, పాలకుర్తి నియోజకవర్గంలో 4555, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో 10, 038 దరఖాస్తులు రాగా.. జిల్లా వ్యాప్తంగా 26045 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. బచ్చన్నపేటలో 3155, జన గామ రూరల్‌లో 783, నర్మెటలో 954, తరిగొప్పులలో 727, జనగామ అర్బన్‌లో 5833 దరఖాస్తులు, చిల్పూరులో 1640, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 2181, లింగాలఘణపురంలో 2092, రఘునాథపల్లిలో 1464, జఫర్‌గఢ్‌లో 2661 దరఖాస్తులు, దేవరుప్పులలో 2186, కొడకండ్లలో 872, పాలకుర్తిలో 1497 దరఖాస్తులు వచ్చాయి. ప్రజా పరిపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదుకు సంబంధించి సీజేఐటీలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని కలెక్టర్ శివలింగయ్య పరిశీలించారు.

ఊడ్చేదెవరు..?



పటేల్‌గూడెం పాఠశాల ప్రాంగణంలో పెరిగిన పిచ్చిమొక్కలు



నవాబుపేటలో చెత్తాచెదారంతో పాటు మురుగునీరు, దుర్గంధంతో పాఠశాల ప్రాంగణం

- పాఠశాలల్లో పారిశుధ్యం ప్రశ్నార్థకం
- పాఠాలు నేర్పే పంతుళ్లే స్వీపర్ల అవతారం
- మూత్రశాలల నిర్వహణా లోపంతో దుర్గంధం
- ప్రభుత్వం పట్టించుకోవాలని పంతుళ్ల విజ్ఞప్తి

లింగాలఘణపురం, జనవరి 5 : ఆరోగ్యమే మహాభాగ్యం.. పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం.. అంటూ నిత్యం బోధించే పాఠశాల ప్రాంగణాలే అపరిశుభ్ర వాతావరణంలో తచ్చాడు తున్నాయి. చెత్తాచెదారాన్ని ఊడ్చే దిక్కులేక.. అయితే పిల్లలు.. లేకుంటే పంతుళ్లే పారిశుధ్య కార్మికులుగా అవతారమెత్తే దుస్థితి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను వెంటాడుతోంది. ప్రభుత్వం పాఠశాలల్లో స్వీపర్ల నియామకాన్ని ఎత్తేయడంతో సరస్వతీ నిలయాలు అపరిశుభ్రతకు చిరునామాగా దర్శనమిస్తున్నాయి. రెండేళ్ల క్రితం మరుగుదొడ్లు, మూత్రశాలలను శుభ్రం చేసే స్కావెంజర్లను తొలగించడంతో పారిశుధ్య చర్యలు ప్రశ్నార్థకంగా మారాయి. స్కావెంజర్ల స్థానంలో పాఠశాలల పారిశుధ్య బాధ్యతలను స్థానిక గ్రామపంచాయతీ సిబ్బందికి అప్పగించినా సక్రమంగా అమలు జరగడం లేదు. జిల్లావ్యాప్తంగా ఉన్న అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, మూత్రశాలల వద్ద పారిశుధ్య చర్యలు కొరవడటంతో పిచ్చిమొక్కలతో నిండిపోతున్నాయి.

పంతుళ్లే పారిశుధ్య చర్యలు..

జనగామ జిల్లాలో 482 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అనేక పాఠశాలల్లో పారిశుధ్య చర్యలు చేపట్టేందుకు స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది సక్రమంగా రాకపోవడంతో సంబంధిత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులే వంతుల వారీగా పారిశుధ్య చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఒకవేళ పంతుళ్లు ఇబ్బందిగా బాధపడితే అక్కడక్కడ విద్యార్థులు కూడా పారిశుధ్య పనులు చేయా ల్సి వస్తుందని కొంత మంది ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల తెరిచే సమయా నికి పంచాయతీ పారిశుధ్య కార్మికులు అందుబాటులో లేకుండటంతో సంబంధిత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులే తరగతి గదులు, స్టాఫ్‌రూం, ఓపెన్ కారిడార్‌లను చీపుర్లు చేతపట్టి పరిశుభ్రం చేసుకుంటున్నారు.

పంచాయతీ కార్మికులపై బండెడు బాధ్యతలు..

ఇప్పటికే గ్రామపంచాయతీ వ్యవస్థలో అరకొర వేతనాలు.. ఎప్పుడొస్తాయో కూడా సరిగా తెలియని అయోమయ బతుకులను వెళ్లదీస్తున్న పంచాయతీ కార్మికుల తలపై బండెడు బాధ్యతలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను ప్రభుత్వం పార్ట్‌టైం ఉద్యోగులుగా పరిగణిస్తూ తమ చేత లెక్కలేనన్ని పనులను చేయిస్తూ వెట్టి చాకిరికి పాల్పడుతుందని దీనికి తోడుగా పాఠశాలల పరిశుభ్రత బాధ్యతలను అదనంగా తమ నెత్తిపై మోపడం ఇబ్బందిగా ఉందంటున్నారు పారిశుధ్య కార్మికులు. గ్రామాల్లో నెలకొన్న పారిశుధ్య సమస్యలను, డ్రైనేజీల నిర్వహణను, వీధుల్లో ఊడ్చడం లాంటి పనులే తమకు తలకుమించిన భారంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమకు ఇచ్చే వేతనం కంటే పదిరెట్లు అదనంగా పనులు చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో 1138 మంది మల్టీపర్పస్ కార్మికులు..

జనగామ జిల్లాలోని 12 మండలాల పరిధిలో 283 గ్రామపంచాయతీలు ఉండగా 482 పాఠశాలలు ఉన్నాయి. అయితే గ్రామపంచాయతీల పరిధిలో 1138 మంది మల్టీపర్పస్ కార్మికులు పనిచేస్తుండగా అదనంగా మరో 10 మంది మాత్రం స్వీపర్లుగా పనిచేస్తున్నారు. సంబంధిత గ్రామా లకు చెందిన మల్టీపర్పస్ కార్మికులు ఆయాగ్రామాల్లో పారిశుధ్య చర్యలు చక్కదిద్దే వరకే ఉన్నకాస్త పుణ్యకాలం గడిచిపోతుందని పాఠశాలలకు వెళ్లే సమయం దొరకడం లేదని పారిశుధ్య కార్మికులు అంటున్నారు.

ఉపాధ్యాయులే చందాలు వేసుకుని..

జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో పారిశుధ్య చర్యలను చేపట్టేందుకు ఎవరో వస్తారని, పారిశుధ్యం చేస్తారని ఎదురుచూడకుండా అక్కడ పనిచేసే ఉపాధ్యాయులే తలా కొంత చందారూపంలో డబ్బులను పోగు చేసుకుని ప్రైవేటు వ్యక్తులతో పారిశుధ్య చర్యలను చేపడు తుండటం విశేషం. దీంతో అక్కడక్కడ కొన్ని పాఠశాలల్లో పారిశుధ్య చర్యలు సక్రమంగా నిర్వహణ జరుగుతుంది.

ప్రభుత్వం పునరాలోచించాలి..

తెలంగాణ ప్రభుత్వం రెండేళ్ల క్రితం తొలగించిన స్కావెంజర్లను తిరిగి నియమించేందుకు పునరాలోచించాలని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. రూ. లక్షల కోట్లు బడ్జెట్‌తో పనికిరాని పథకాలకు దుబారా ఖర్చు చేస్తున్న ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య చర్యలను చేపట్టేందుకు స్వీపర్లను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని బలంగా డిమాండ్ చేస్తున్నారు.

అపరిశుభ్రంగా మరుగుదొడ్లు..



స్కావెంజర్లు లేకపోవడంతో అపరిశుభ్రంగా ఉన్న నవాబుపేట హైస్కూల్ మూత్రశాలలు

ప్రతీ పాఠశాలలో వందల సంఖ్యలో విద్యార్థులు, వారితో పాటుగా పదుల సంఖ్యలో ఉన్న ఉపాధ్యాయులు వెరసి మరుగుదొడ్ల వాడకం కంపుమయంగా మారిపోతోంది. వాటిని పరిశుభ్రం చేసే స్కావెంజర్లు రెండేళ్లుగా లేకపోవడంతో దుర్గంధమే రాజ్యమేలుతుంది. పాఠశాల తరగతి గదులు, వరండాల్లో పారిశుధ్య చర్యలు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి శుభ్రం చేసుకుం టున్నప్పటికీ మరుగుదొడ్ల విషయంలో వెనుకంజ వేస్తుండటం ఇందుకు కంపుమయానికి కారణంగా నిలుస్తోంది. దీంతో మరుగుదొడ్లు, మూత్రశాలల పరిసరాలు పిచ్చిమొక్కలతో నిండిపోయి విషపురు గులకు నిలయంగా మారుతున్నాయని అటు ఉపాధ్యాయలు, ఇటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పారిశుధ్య చర్యల కోసం స్కూల్ గ్రాంట్‌ను వాడుకోవచ్చు

- రాము, జిల్లా విద్యాశాఖాధికారి, జనగామ



జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు లేకపోవడంతో స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది చేత పారిశుధ్య చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఒకవేళ ఎక్కడైనా జీపీ సిబ్బంది పనిభారంతో ఏదేని పాఠశాలలో పారిశుధ్య చర్యలు మందకొడి కారణంగా సమస్య తీవ్రంగా ఉన్నట్లయితే అక్కడ స్కూల్ గ్రాంట్ ఫండ్‌ను వినియోగించుకొని పారిశుధ్య చర్యలు చేపట్టేందుకు ఆయాపాఠశాలల హెడ్మాస్టర్లను ఆదేశించాం. ఎక్కడ కూడా మరుగుదొడ్లు, మూత్రశాలలు అపరిశుభ్రంగా ఉన్నట్లు నా దృష్టికి రాలేదు.

బాలికను గర్భవతిని చేసిన నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

ఊళ్లో మంత్రగాడిగా, పట్టణంలో ఆయుర్వేద డాక్టర్‌గా మోసాలు



నిందితుడు ప్రసాద్

జనగామ టౌన్, జనవరి 5: కడుపు నొప్పితో వెళ్లిన ఓ బాలికను తాయత్తుతో తగ్గిస్తానని దగ్గర చేసుకున్నాడు. చివరికి మాయమాటలతో శారీరకంగ వంచించి కడుపు చేశాడు. కథ అడ్డం తిరిగి కటకటాలపాలయ్యాడు. జనగామ పోలీస్ స్టేషన్‌లో నాలుగేళ్ల క్రితం నమోదైన ఈ కేసును పరిశీలించిన జనగామ న్యాయస్థానం ఆ మాయలోడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

జనగామ సీఐ శ్రీనివాస్ యాదవ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్టీవెన్ తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ మండలం చీటకోడూరు గ్రామానికి చెందిన బొట్ల ప్రసాద్(35) స్వగ్రామంలో మాంత్రికుడిగా చెలామణి అయ్యేవాడు. ఈ క్రమంలో ఎవరైనా జ్వరాలతో, ఇతర సమస్యలతో వచ్చిన వారికి తాయత్తులు కడుతూ జీవనోపాధి పొందేవాడు. ఈయనకు ఇద్దరు భార్యలు, నలుగురు పిల్లలు న్నారు. అదే సమ యంలో జనగా మ పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో తనను ఆయుర్వేద డాక్టర్‌గా పరిచయం చేసుకుంటూ ఎముకల దవాఖాన ఏర్పాటు చేశాడు.

కడుపు నొప్పితో వచ్చిన బాలికను...

జనగామకు చెందిన ఓ బాలికకు కడుపు నొప్పి రావడంతో ఆమె కుటుంబ సభ్యులు సూర్యాపేట రోడ్డులో ప్రసాద్ నిర్వహిస్తున్న ఆస్పత్రికి తీసుకె ళ్లారు. ఆమెను పరీక్షించిన ప్రసా ద్ ఎవరో చేతబడి చేశారని చెప్పి తాను నయం చేస్తానని నమ్మించాడు. ఓ తాయత్తు కట్టి వారానికోసారి రావాలని చెప్పాడు. నాలుగు వారాల పాటు ఆస్పత్రికి తిరిగిన బాలికను మంచి జీతం ఇస్తానని చెప్పి తన ఆస్పత్రిలో రిసెప్షనిస్ట్‌గా పెట్టుకున్నాడు. ఆ తరువాత తనకు పెళ్లి కాలేదని, ఆమెను చేసుకుంటానని బాలికను నమ్మించి దగ్గరయ్యాడు. శారీరకంగా వాడుకుని గర్భవ తిని చేశాడు. ఆ తరువాత పెళ్లిపై అమ్మాయి నిలదీస్తే ఓ గుడిలో మొక్కు బడిగా దండలు మార్చుకుని ఆ తరువాత ఆమె ను వదిలేశాడు. తీరా.. ఆయనపై ఆరా తీస్తే అప్పటికే ప్రసాద్‌కు ఇద్దరు భార్యలు ఉన్నట్లు తెలిసింది. మోస పోయానని గ్రహించిన బాధిత బాలిక జనగామ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ విషయమై 2019 మే నెలలో జనగామ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి ఏసీపీ వినోద్ కుమార్ కేసును టేకోవర్ చేయగా నాలుగేళ్లు కేసు దర్యాప్తులో ఉంది. జనగామ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి పూర్తి సాక్షాధారాలు కోర్టుకు సమర్పించారు. శుక్రవారం కేసు ట్రయల్‌కు రాగా సాక్ష్యాధారాలను పరిశీలించిన జడ్జి రవీంద్రశర్మ సంచలన తీర్పునిచ్చారు. బాలికను మోసం చేసిన నిందితుడికి ఐపీసీ 417, 420, 376, సెక్షన్ 5 పోక్సో చట్టం కింద 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.80 వేల జరిమానా విధించారు.

కేయూలో కలకలం

- ఏసీబీ వలలో ఆడిట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య
- పాల బిల్లులు మంజూరు చేసేందుకు లంచం డిమాండ్
- విసిగి వేసారి ఏసీబీని ఆశ్రయించిన కాంట్రాక్టర్
- రూ.50వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత





ఏఆర్ కిష్టయ్యను విచారిస్తున్న ఏసీబీ అధికారులు, ఏసీబీకి పట్టుబడిన ఏఆర్ ఇష్టయ్య

హనుమకొండ క్రైం/ కేయూ క్యాంపస్, జనవరి 5: కాకతీయ యూనివర్సిటీలోని అడిట్ విభాగంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న సిగసారపు కిష్టయ్య ఓ పాల కాంట్రాక్టర్ నుంచి రూ.50వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. శుక్రవారం ఉదయం 12గంటలకు కేయూలో పెండెం రాజేందర్ అనే వ్యక్తి నుంచి లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం..

వరంగల్ కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన పెండెం రాజేందర్ 15 ఏళ్లుగా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో నడుస్తున్న మహిళలు, పురుషుల హాస్టళ్లలో పాలు, పెరుగు సరఫరా చేస్తున్నాడు. ఇందుకు ప్రతీ నెల కేయూ ఆడిట్ విభాగం నుంచి వచ్చే డబ్బులను తీసుకుంటాడు. ఈ క్రమంలో రెండేళ్లకు గానూ రూ.15లక్షల బిల్లులు రావాల్సి ఉంది. దీని కోసం రాజేందర్ పలుమార్లు అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్యను కలిసి తనకు రావాల్సిన బిల్లులు ఇవ్వాలని కోరారు. అయినా కిష్టయ్య వినిపించుకోలేదు. బిల్లులు మంజూరు చేయాలంటే మొత్తంగా రూ.75వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో చేసేదేమీలేక రాజేందర్ ఒకసారి రూ.15వేలు, మరో సారి రూ.10వేలు ఆన్‌లైన్‌లో పంపించాడు. రెండు విడతల్లో రూ.25 వేలు ఇస్తానని, తర్వాత రూ.50వేలు ఇస్తానని ఒప్పుకున్నాడు. ఇద్దరి ఒప్పందం ప్రకారం గత నెల రెండు సార్లు ఆన్‌లైన్‌లో రూ.25వేలు పంపించగా రూ.8 లక్షల చెక్కును అప్పగించాడు. మిగతా రూ.7లక్షలకు రూ.50వేలు ముందుగానే ఇవ్వాలని ఒత్తిడి తెచ్చాడు. ఈ క్రమంలో రాజేందర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సలహా మేరకు రూ.50వేలతో శుక్రవారం కేయూకు వెళ్లాడు. పరిపాలన విభాగం ఆడిట్ కార్యాలయంలో తెచ్చిన డబ్బును కిష్టయ్యకు అందించాడు. ఇంకేముంది.. అక్కడే మాటువేసి ఉన్న అవినీతి నిరోధక శాఖ అధికారులు మూకుమ్మడిగా దాడిచేశారు. నగదును స్వాధీనం చేసుకుని వారు అప్పటికే తెచ్చిన రసాయనాలలో పరీక్షించారు. నగదును స్వాధీనం చేసుకుని కిష్టయ్యను హైదరాబాద్‌లోని ఏసీబీ కార్యాలయానికి తరలించారు. విచారణ అనంతరం ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ఈ దాడులలో అవినీతి నిరోధక శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు శ్యాంసుందర్, కె. శ్రీనివాస్, నీలం రవిలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

10 శాతం ఇస్తే బిల్లు చేస్తానన్నాడు..

- బాధితుడు రాజేందర్



పాలు, పెరుగు బిల్లుల కోసం కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరిగాను. రూ.15లక్షల బిల్లులు చేయాలని అడిగితే 10 శాతం కావాలని డిమాండ్ చేశాడు. బతిమిలాడితే రూ.75వేలు ఒప్పుకున్నాడు. ముందుగా రూ.25వేలు ఇచ్చాను. కొంత బిల్లు చేశాడు. మిగతా డబ్బులకు తీవ్ర ఇబ్బందికి గురి చేశాడు. చివరికి కాళ్ల బేరానికి వెళ్లాను. కనికరించకుండా డబ్బులు డిమాండ్ చేశారు. దిక్కు తోచని స్థితిలో ఏసీబీని ఆశ్రయించాను.

రోడ్లు, పార్కింగ్ స్థలాల పనులు

త్వరగా పూర్తి చేయాలి

అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం

మేడారం జాతర ఏర్పాట్ల పరిశీలన



పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

మేడారం, జనవరి 5: మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర కోసం చేపట్టిన రోడ్లు, పార్కింగ్ స్థలాల పనులను ఫిబ్రవరి 1వ తేదీ లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శుక్రవారం తాడ్వాయి మండలంలోని మేడారం పరిసరాల్లో కొనసాగుతున్న పనులను ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. పస్రా-మేడారం, మేడారం-భూపాలపల్లి, తాడ్వాయి-మేడారం రూట్లలో చేపట్టిన రోడ్ల మరమ్మతులను స్వయంగా పరిశీలించారు. ఆయా చోట్ల ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ ప్రదేశాలు, చిలుకలగుట్ట, జంపన్నవాగు ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ ప్రదేశాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. జంపన్న వాగుపై ఊరట్టం వద్ద నిర్మిస్తున్న కాజ్‌వే పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మేడారం, ఊరట్టంలోని గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో జాతర విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి వసతి ఏర్పాట్లను పరిశీలించారు.

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఏటూరునాగారం ఐటీడీఏ పీవో అంకిత్, ఏపీవో వసంతరావు, ఈఈ ప్రేమలత, పీఆర్ ఈఈ అజయ్‌కుమార్, ఆయా ఇంజనీరింగ్ శాఖల డీఈలు రఘువీర్, చందర్, రవీందర్, స్టాటిస్టిక్ అధికారి రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రాణం తీసిన ఉన్మాదం

- కన్నతల్లిని రోకలితో కొట్టి చంపిన కొడుకు
- అడ్డువచ్చిన మరో మహిళపైనా దాడి
- సైకో తీరుతో వణికిపోయిన తిరుమలగిరి గ్రామస్థులు
- నిందితుడిని బంధించిన చిన్నకోడెపాక ప్రజలు



హత్యకు గురైన కంచర్లకుంట్ల హైమ (ఫైల్)



తాళ్లతో కట్టివేసి ఉన్న నిందితుడు రాజిరెడ్డి

రేగొండ, జనవరి 5 : మతి స్థిమితం తప్పిందో... ఉన్మాదమో తెలియదుగానీ అతడు.. తన కన్న తల్లినే దారుణంగా హత్య చేశాడు. అడ్డు వచ్చిన మరో మహిళపైనా దాడికి దిగాడు. తీవ్ర గాయాలతో ఆమె మృత్యువుతో పోరాడుతోంది. ఈ దారుణ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఉన్మాది తీరుతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. తల్లిని చంపిన అనంతరం ఉన్మాది అక్కడి నుంచి పరారై మరో గ్రామంలో తిరుగుతుండగా గ్రామస్థులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. నవమాసాలు మోసి కనిపెంచిన తల్లిని కొడుకే కడతేర్చడం ప్రతీ ఒక్కరిని నివ్వెరపరిచింది.

కుటుంబ సభ్యులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం... జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన కంచర్లకుంట్ల మోహన్‌రెడ్డి-హైమ దంపతులకు ఇద్ద రు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు రాజిరెడ్డి(42) భార్య సరితతో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతని ఇద్దరు కుమారులు హనుమకొండలోని ప్రైవేటు పాఠశాలలో చదువుకుంటున్నారు.

అయితే రాజిరెడ్డి కొంతకాలంగా మానసిక రుగ్మతతో బాధపడుతూ అప్పుడప్పుడు భార్యతో గొడవ పడేవాడు. ఐదేళ్లుగా ఎలాంటి సమస్య లేకుండా ఉన్న రాజిరెడ్డి... గత పది రోజులుగా నిద్రపోకుండా గొడవ చేస్తూ తనకు శక్తి ఆవహించిందని చెప్పడం మొదలుపెట్టాడు. దీంతో అతనికి భార్య సరిత, తల్లి హైమ తాయత్తు కట్టించారు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి రాజిరెడ్డి మళ్లీ గొడవకు దిగాడు. తెల్లవారాక ఆస్పత్రికి వెళ్దామని పడుకోమని చెప్పగా 'నన్ను ఏం చేస్తున్నారు.. చంపుతారా..' అంటూ తల్లి, భార్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుర్భాషలాడాడు. దీంతో తల్లి హైమ, భార్య సరిత భయంతో ఎదురుగా ఉన్న తమ ఇంట్లోకి వెళ్లి పడుకున్నారు. అయితే రాజిరెడ్డి ఊరుకోకుండా బయటికి రాకపోతే ఇంట్లో ఉన్న పత్తి కాలబెడుతా అంటూ హెచ్చరించడంతో తల్లి బయటకు వచ్చింది. ఈ సమయంలో రాజిరెడ్డి పక్కనే ఉన్న రోకలి తీయడంతో తల్లి, భార్య చెరో వైపు పరిగెత్తారు. తొలుత తల్లి హైమ(60) తలపై విచక్షణ రహితంగా దాడి చేయగా, ఆమె తల భాగం మొత్తం ఛిద్రమై అక్కడికక్కడే మృతి చెందింది.

ఇదే సమయంలో పక్కింట్లో ఉన్న ఊకంటి జ్యోతి బయటకు వచ్చి అడ్డుకోబోగా ఆమెపై దాడి చేయడంతో తీవ్ర గాయాలతో కింద పడిపోయింది. నిందితుడి భార్య పారిపోయి చుట్టుపక్కల వారిని తీసుకువచ్చేలోగా 'ఇద్దరిని చంపేసిన.. ఎవరు వస్తారో రండి.. అందరిని చంపుతా..' అని రాజిరెడ్డి ముందుకు రావడంతో అందరూ భయంతో ఇళ్లల్లోకి వెళ్లిపోయారు. అనంతరం నిందితుడు రోకలితో పారిపోయాడు.

గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ వేణుచందర్, ఐదుగురు ఎస్సైలు, పోలీసు సిబ్బందితో గ్రామానికి చేరుకున్నారు. గాయపడిన జ్యోతిని అంబులెన్సులో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం ఉదయం వరకు నిందితుడి కోసం గాలించారు.

కాగా, గోరికొత్తపల్లి మండలంలోని చిన్నకోడెపాకలో రాజిరెడ్డి అనుమానాస్పదంగా తిరుగుతుండగా గ్రామస్థులు పట్టుకుని కట్టేసి పోలీసులకు సమాచారం అందిచారు. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సిబ్బందితో చేరుకుని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డీఎస్పీ రాములు తిరుమలగిరిలోని సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రత్యక్ష సాక్షులు, కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కాపాడబోయి ప్రాణాల మీదకు...

పక్క ఇంట్లో గొడవ జరుగుతందని తెలిసి నిద్రలేచి బయటకు వచ్చి కాపాడబోయిన ఊకంటి జ్యోతి(బంధువు) ప్రాణాలకే ప్రమాదం ఏర్పడింది. రాజిరెడ్డి దాడిలో గాయపడ్డ జ్యోతి కోమాలోకి వెళ్లిపోగా హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. కాగా, రవీందర్‌రెడ్డి-జ్యోతి దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. జ్యోతి చిన్న కుమారుడు పది నెలల క్రితం పరకాలలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంవత్సరం లోపే ఈ ఘటన జరగడంతో బంధువులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరు అయ్యారు.



గాయపడ్డ ఊకంటి జ్యోతి (తిరుపతక్క)

తండ్రిని రాయితో కొట్టి చంపిన కొడుకు


మృతిచెందిన కందళం లింగాచారి

గూడూరు(మహబూబాబాద్ జిల్లా), జనవరి 5 : ఆస్తి తగదాల విషయంలో తండ్రిని కుమారుడు రాయితో కొట్టి చంపిన ఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తీగలవేణిలో శుక్రవారం చోటు చేసుకుంది. గూడూరు ఎస్సై రాణాప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం..

తీగలవేణి గ్రామానికి చెందిన కందళం దేవేంద్రమ్మ-లింగాచారి (70) దంపతులకు బ్రహ్మాచారి, కృష్ణ, రమేష్ సంతానం. లింగాచారికి ఆరెకరాల వ్యవసాయ భూమి ఉంది. ముగ్గురు కుమారులకు సమానంగా ఆ భూమిని పంచి, ఇచ్చాడు. లింగాచారిలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో అర్చకుడిగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. చిన్నకుమారుడు రమేష్ ఏం పనిచేయకుండా మద్యానికి బానిసై తండ్రి, సోదరులతో తరుచూ గొడవ పడుతుండేవాడు. మద్యం సేవించి వచ్చిన రమేష్ మద్యం మత్తులో లింగాచారి నిద్రిస్తుండగా రాయితో కొట్టి, చంపాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు బ్రహ్మాచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాణాప్రతాప్ తెలిపారు.

నేడు, రేపు బ్రహ్మకుమారిల స్వర్ణోత్సవాలు

సుబేదారి, జనవరి 5: వరంగల్ కేంద్రంగా ఆధ్యాత్మిక సేవలు ప్రారంభించి 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా శని, ఆదివారం రెండు రోజుల పాటు బ్రహ్మకుమారీల ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో హనుమకొండ హంటర్‌రోడ్డులోని డి-కన్వెన్షన్ హాల్‌లో స్వర్ణోత్సవాలు నిర్వహించనున్నట్లు బ్రహ్మకుమారి శ్రీదేవి తెలిపారు. డి-కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీదేవి మాట్లాడుతూ.. ఈ స్వర్ణోత్సవాలకు ముఖ్య అతిథిగా మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు హాజరవుతారని అలాగే ఉమ్మడి జిల్లాలో ఉన్న 12 నియోజకవర్గ ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. శనివారం ఉదయం అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ఒక కొత్త ఆరంభానికి సాకారాత్మక పరివర్తన అంశంపై ఆధ్యాత్మిక కార్యక్రమం, సాయంత్రం 4:30 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజుతో ఆరోగ్య ప్రసంగం, సామూహిక రాజయోగ ధ్యానం అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. 7వ తేదీ ఉదయం 6:30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర నుంచి వచ్చే సుమారు 4 వేల మంది బ్రహ్మకుమారీల సభ్యులతో ఆధ్యాత్మిక సమావేశం, సేవలు అందించిన వారికి సత్కారాలు ఉంటాయని తెలిపారు.

పాలిటెక్నిక్ రెండో సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సుబేదారి, జనవరి 5: ఐటీఐలో రెండేళ్ల వ్యవధిగల కోర్సుల్లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు పాలిటెక్నిక్‌లో రెండో సంవత్సరంలో ప్రవేశం కోసం బ్రిడ్జి కోర్సుకు దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ ప్రభుత్వ ఐటీఐ(బాలుర) ప్రిన్సిపాల్ ఎల్.జుమ్లానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జుమ్లా నాయక్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బీకామ్ విద్యార్థులకు 3 మార్కులు

కేయూ క్యాంపస్, జనవరి 5: కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ బీకామ్ మూడో ఏడాది ఐదో సెమిస్టర్ ప్రశ్నపత్రం ఈ-కామర్స్ సబ్జెక్టులో ఒకే ప్రశ్న రెండుదఫాలుగా వచ్చిన అంశాన్ని 'ఆంధ్రజ్యోతి' వెలికితీసిన నేపథ్యంలో వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారులు స్పందించారు. డిగ్రీ ఈ- కామర్స్ పరీక్షలకు హాజరైన విద్యార్థులందరికీ తప్పుడు ప్రశ్నకు అదనంగా 3 మార్కులను కేటాయిస్తామని ప్రకటించారు. జరిగిన తప్పిదంపై సంబంధిత అధికారులపై చర్యలుంటాయని తెలిపారు.

గురుకులంలో ప్రవేశ పరీక్ష

హనుమకొండ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : దేవన్న పేట ప్రభుత్వ గురుకులంలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను 5వ తరగతి (ఇంగ్లీష్ మీడియం) ప్రవేశాలకు ఫిబ్రవరి 11న ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు టీటీడబ్ల్యుయూఆర్‌జెసీ (బాలికలు) హనుమకొండ ప్రిన్సిపాల్ ఆర్.విమల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈవిద్యా సంవత్సరంలో (2023-24) 4వ తరగతి చదువుతున్న అర్హులైన వారు ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ (ఆర్‌ఎస్) కింద ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో ఈనెల 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అంతా ఆయనే..

హాస్టల్స్ బిల్లుల చెల్లింపుల్లో ఎ.ఆర్. కిష్టయ్యపై పలు ఆరోపణలు

ఏసీబీ ట్రాప్‌తో బెంబేలెత్తుతున్న కేయూ ఉద్యోగులు

గతంలో పరీక్షల విభాగంపై పోలీసుల విచారణ



కేయూ క్యాంపస్, జనవరి 5: కాకతీయ యూనివర్సిటీలో ఏసీబీ దాడులతో అవినీతి ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వర్సిటీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో శుక్రవారం అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్.కిష్టయ్య పట్టుకోవడంతో వర్సిటీలో కలకలం రేగింది. గతంలో పరీక్షల విభాగంలో సర్టిఫికెట్ల జారీలో అక్రమాలు జరిగాయనే ఫిర్యాదులు పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వానికి అందాయి. దీంతో అప్పటి కాజీపేట ఏసీపీ కోయ ప్రవీణ్‌కుమార్ ప్రత్యేక విచారణ అధికారిగా నియమించి సర్టిఫికెట్ల జారీ, పరీక్షల విభాగంలో చోటు చేసుకున్న అక్రమాల దందాలను బయటికి తీశారు. తర్వాత అప్పటి పరీక్షల నియంత్రణాధికారులపై కేసులు నమోదు చేసిన విచారణ చేపట్టారు. అయితే అప్పటి కేసు అతీగతి లేకుండా పక్కన పెట్టారు. ఇదిలా ఉండగా, వర్సిటీలో తాజాగా పి.రాజేందర్ అనే పాలు, పెరుగు కాంట్రాక్టర్ ఫిర్యాదుతో ఏసీబీ పోలీసులు వలపన్ని కిష్టయ్యను పట్టుకున్నారు.

ఆది నుంచి వివాదాస్పదుడే..

ఏఆర్ కిష్టయ్య ఆది నుంచి వివాదాస్పదుడనే ఆరోపణలున్నాయి. సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాలలో ఎక్కువ కాలం అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించారు. అక్కడ పలు అక్రమాలకు పాల్పడ్డారనే ఫిర్యాదులు రావడంతో వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ ఆదేశాల మేరకు అప్పటి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.వెంకట్రామిరెడ్డి ఇద్దరు అసిస్టెంట్ రిజిస్ట్రార్లతో విచారణ కమిటీని నియమించారు. అయితే విచారణ కమిటీ ఇప్పటి వరకు రిపోర్టు ఇవ్వలేదు.

అవినీతి ఆరోపణలపై కమిటీ విచారణను ఎదుర్కొంటున్న కిష్టయ్యను వర్సిటీలోని కీలకమైన పదవిలో నియమించి అవినీతికి ఊతం ఇచ్చారనే చర్చలు జరుగుగుతున్నాయి. ఈయన హాస్టల్స్ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా, అడిట్ అధికారిగా రెండు పదవుల్లో కొనసాగుతున్నారు. హాస్టల్స్ కార్యాలయంలో బిల్లులను స్వయంగా తయారు చేసి, అయనే చెల్లించే వెలుసుబాటు ఉంది. అందుకే కాంట్రాక్టర్లను డబ్బులు అడిగారనే ఆరోపణలున్నాయి. ఒకే అధికారి బిల్లు రూపొందించే పదవిలో కొనసాగుతూ అదే బిల్లును చెల్లింపు చేసే అధికారం కల్పించడంతోనే అవినీతికి బీజం పడిందని తెలుస్తోంది.

ఫోన్ రికార్డులు లీక్

ఏసీబీ అధికారులకు చిక్కిన కేయూ అడిట్ ఆఫీసర్ కిష్టయ్య కాంట్రాక్టర్ పి.రాజేందర్‌తో జరిపిన ఫోన్ రికార్డులు వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొడుతున్నాయి. కాంట్రాక్టర్ రాజేందర్‌తో పాటు ఇతర సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్ల నుంచి లంచాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఏసీబీ అధికారులకు కిష్టయ్య బాధితుడు ఫోన్ రికార్డులను కూడా అందచేశారు.

వర్సిటీ ఉద్యోగుల గుండెల్లో రైళ్లు

వర్సిటీలో కొందరు ఉద్యోగుల అవినీతికి అడ్డూ అదుపూ లేదు. నేరుగా కళాశాలల అధికారులు డబ్బులు వసూలు చేసుకుంటున్నారని తెలుస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి వచ్చే కళాశాలల ప్రిన్సిపాల్‌తోపాటు ప్రయివేటు కళాశాలల యాజమాన్యాల నుంచి విచ్చలవిడిగా లంచాలు తింటున్నారనే ఆరోపణలున్నాయి. డబ్బులు చెల్లించని కళాశాలలకు నిబంధనల పేరుతో అనుమతులను అపేస్తారనే అపవాదులున్నాయి డబ్బులిస్తే అన్ని ఆల్‌రైట్ అనే చర్చ జరుగుతోంది. కళాశాలల తనిఖీల పేరుతో వర్సిటీ ఉన్నతాధికారులకు నచ్చిన అధికారులను బృందాలుగా ఏర్పాటు చేసుకుని వాటాలు పంచుకుంటున్నారని తెలుస్తోంది. పరీక్షల విభాగంలో విద్యార్థుల నుంచి సర్టిఫికెట్ల నుంచి మొదలుకుని ఇతర పనులన్నింటికీ డబ్బులు వసూలు చేస్తారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

అందుబాటులో ఉండి సేవ చేస్తా..

నియోజకవర్గంలో ప్రతీ ఎకరాకు సాగు నీరు అందిస్తా..: రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్


ఎల్కతుర్తిలో కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

ఎల్కతుర్తి, జనవరి 5: మంత్రి పదవి హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు తనకు ఇచ్చిన గౌరవమని, అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సేవ చేసుకుంటానని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఎల్కతుర్తి మండల కేంద్రానికి మంత్రి పొన్నం మొదటి సారి రాగా, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో మండల కేంద్రానికి చేరుకున్నారు. బస్టాండ్ కూడలి వద్ద మంత్రికి పూలమాలలు వేసి బాణాసంచా పేల్చుతూ స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారులను కలుస్తూ ఆప్యాయంగా పలకరించారు. మంత్రితో సెల్ఫీ తీసుకుంటూ ప్రజలు సందడి చేశారు. అనంతరం ఎస్‌ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో గ్రామాల వారీగా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో గ్రామాల్లో అనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. వాటి పరిష్కారానికి గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఏ విధంగా పర్యటించానో ఆదే విధంగా వచ్చి దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తానన్నారు. హుస్నాబాద్ నియోజకపరిధిలో ఉన్న ప్రాజెక్టుల ద్వారా ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించే విధంగా చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు. గౌరవెల్లి, వరద కాలువ ఫేస్ - 2, శ్రీరాం సాగర్, దేవాదుల కాలువల ద్వారా ఎంత వీలైతే అంత ఎక్కువగా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో అనారోగ్యం బారిన పడిన వ్యక్తులకు ఆస్పత్రుల్లో నాణ్యమైన చికిత్స అందించడానికి నియోజక వర్గంలో ప్రత్యేక వ్యక్తిని ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. రోడ్లు, కుల సంఘాలు, తాగునీటి సమస్యలు, బస్సుల కొరత వంటి సమస్యల తీవ్రతను బట్టి పరిష్కారానికి ముందుకు తీసుకెళ్లుతానని హామీ ఇచ్చారు. భారీ మోజారిటీతో గెలిపించి తనకు రాష్ట్ర కేబినెట్‌లో స్థానం కలుగడానికి కృషి చేసిన ప్రజలందరికీ రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, టీపీసీసీ సభ్యులు బొమ్మనపెల్లి అశోక్‌రెడ్డి, సర్పంచ్‌లు చల్లా మల్లారెడ్డి, రవిందర్‌రెడ్డి, రాము, నాయకులు గోలి రాజేశ్వర్ రావు, సంతాజీ, రమేష్, అక్తర్, మహేందర్, శ్రీకాంత్, రాజు, నవీన్, సంపత్, గంగాధర్, శ్రీధర్, వెంకటేష్, స్వరూప, సుష్మ, తోకల శ్రీనివాస్, పున్నం పాల్గన్నారు.


మంత్రికి పూలమాలలు వేస్తున్న నాయకులు

వినతుల వెల్లువ

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో దశాబ్దాలుగా నెలకొన్న సమస్యలపై గ్రామస్థులు, కార్యకర్తలు వినతి పత్రాలను మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేశారు. గ్రామాల్లో రోడ్లు, కమ్యూనిటీ భవనాలు లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని నాయకులు వాపోయారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి మంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిలో ఏర్పాటుచేసుకున్న నివాసాలకు విద్యుత్, డ్రెయినేజీ సౌకర్యం కల్పించాలని కాలనీవాసులు విన్నవించుకున్నారు. మోడల్ పాఠశాల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని పాఠశాల ఉపాధ్యాయులు వినతి పత్రాన్ని అందజేశారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శివలింగయ్య

జనగామ టౌన్, జనవరి 5: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రూపొందించిన 2024 సంవత్సరం క్యాలెండర్, డైరీని శుక్రవారం కలెక్టర్ శివలింగయ్య చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్రోజు రామస్వామి, ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య, ఉపాధ్యక్షుడు మర్రి జనార్ధన్‌రెడ్డి, జి.ఎస్.మల్లారెడ్డి, క్యాథరిన్, కొత్తూరి సంపత్‌కుమార్, రామచంద్రం, భుజంగరెడ్డి, సాల్మన్‌రాజు, లక్ష్మయ్య, యాదగిరి, భాస్కర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పకడ్బందీగా ప్రజాపాలన

● జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ ● నేటితో అన్ని గ్రామాల్లో సదస్సులు పూర్తి ● డాటా ఎంట్రీ ప్రారంభం

బచ్చన్నపేట, జనవరి 5: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న ఆరు గ్యారంటీల పథకాల అమలు కోసం నిర్వహిస్తున్న సదస్సులు అన్ని గ్రామాల్లో ముగిశాయి. దరఖాస్తులు చేసుకునేందుకు ఈ నెల 6 వరకు అవకాశం ఉంది. శుక్రవారం మండలంలోని తమ్మడపల్లి, నారాయణపూర్, పడమటికేశ్వాపూర్, సాల్వాపూర్ గ్రామాల్లో అర్హులను గుర్తించేందుకే ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు. నారాయణపూర్ గ్రామంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ పరిశీలించారు. జిల్లా పకడ్బందీగా ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ఇప్పటి వరకు మండల పరిధిలో 13,158 దరఖాస్తులు వచ్చాయని



డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో, ఎంపీడీవో

తెలిపారు. అలాగే రేషన్‌కార్డులు, ఇతర సమస్యలకు సంబంధించి సాదారణ పత్రాలపై 3,456 మంది దరఖాస్తులు చేసుకున్నట్టు తెలిపారు. కాగా దరఖాస్తులకు సంబంధించిన డాటా ఎంట్రీ చేసే ప్రక్రియను రెండు టీంల ఆధ్వ ర్యంలో ప్రారంభించినట్టు వివరించారు. మిగతా గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు ఇస్మాయిల్, బాలకృష్ణ, టీంలీడర్లు తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణలు గ్రామ సభలను పరిశీలించారు. దరఖాస్తులు తీసుకునేటప్పుడు తీసువాల్సిన జాగ్రత్తలపై ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు మేకల కవితరాజు, మానపేట రవీందర్‌రెడ్డి, గిద్దెల రమేశ్, కీసర లక్ష్మీబాగులు. ఆయా గ్రామాల పంచాయతీ కార్య దర్శులు వివిధ శాఖల బాధ్యులు పాల్గొన్నారు.

12 నుంచి జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు

జనగామ టౌన్, జనవరి 5: ఈ నెల 12 నుంచి మూడు రోజుల పాటు జనగామ జిలా కేంద్రంలోని ప్రిస్టన్ గ్రౌండ్ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ సాంబశివరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం జనగామలోని మార్కస్ హోప్ అకాడమీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటిసారిగా జనగామలో జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు జరుగబోతున్నాయన్నారు. ఈ క్రీడల్లో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కేరళ, కర్నాటక, గోవా, పాండిచ్చేరి రాష్ట్రాల టీంలు పాల్గొంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ జనగామ కన్వీనర్ భగత్, శోభన్‌బాబు, రాజేందర్, డాక్టర్ ఎస్.ప్రీతిదయాల్, కె.రవి, మధు, నరేశ్, అర్జున్, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నామస్మరణ ఎంతో ప్రీతిపాత్రం



తాటికొండలో ఇంటింటికి అక్షింతలు అందిస్తున్న సర్పంచ్ ఉమాదేవి

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 5: శ్రీరామ నామస్మరణ ప్రతీ ఒక్కరికి ప్రీతిపాత్రమని తాటికొండ గ్రామ సర్పంచ్ చల్లా ఉమాదేవి తెలిపారు. ఆయోధ్య రామమందిరం నుంచి గ్రామానికి వచ్చిన అక్షింతలను గ్రామస్తులతో కలిసి సర్పంచ్ ఇంటి ంటికి వెళ్లి ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక ఏళ్ల క్రితం ఆయోధ్యలో రామ మందిరంను పునరుద్దరించి జాతికి అంకితం చేస్తున్న శుభ సందర్భంలో ప్రతీ ఒక్కరు అక్షింతలను ఎంతో పవిత్రంగా స్వీకరించి ఆలయంలో రాముడి విగ్రహం ప్రాణ ప్రతిష్ట రోజున ప్రతీ ఒక్కరు కుటుంబ సభ్యుల సమేతంగా అక్షింతలు తల పై చల్లుకొని తన్మయత్వం పొందాలని ఆకాంక్షించారు. జనవరి 22న ఆయోధ్యలో అపూరూప గట్టం సాక్షాత్కారం కాబోతుందన్నారు. ఆ రోజున ప్రతీ ఇంట్లో దీపాలు వెలిగించి పండుగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాములు, పర్శ రాజు, కుసుమ రమేష్, ఘనపురం వీరస్వామి, రవ్వ వెంకటేశ్వర్లు, అక్కెనపల్లి రాములు, బొంగోని యాదగిరిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



శివునిపల్లి పట్టణంలో డీటీఎఫ్ క్యాలెండర్ విడుదల చేస్తున్న హెచ్ఎంలు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జనవరి 5: స్థానిక శివునిపల్లి హైస్కూల్ కాంపెక్స్‌లో శుక్రవారం డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కాంప్లెక్స్ హెచ్ఎం కె.ప్రవీణ్ కుమార్, హెచ్ఎంలు శోభారాణి, షరోన్ చేతుల మీదుగా డీటీఎఫ్ నాయకులు క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘ జిల్లా బాధ్యులు వి.కొంరెల్లి, యాద శ్రీనివాస్, అమీద్, రాజ హన్మంతారెడ్డి, వెంకటయ్య, భూపాల్, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఆర్డీవో

- మండలంలో ముగిసిన ప్రజాపాలన సభలు

జఫర్‌గఢ్, జనవరి 5 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ రాంమూర్తి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా ఏడవ రోజు శుక్రవారం మండలంలోని రఘునాథ్‌పల్లి, ఓబులాపూర్, ముగ్దుం తండాలో గ్రామసభలు నిర్వహించారు. రఘునాథ్‌పల్లి గ్రామసభలో ఆర్డీఓ రాంమూర్తి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన గ్యారంటీ పథకాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అందరికీ అందేలా దరఖాస్తులను అందుబాటులో ఉంచామన్నారు. ఎలాంటి ఇబ్బంది పడకుండా ప్రజాపాలన కేంద్రాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ల సహకారంతో వివిధ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇక నుంచి ప్రతి నాలుగు నెలలకోసారి గ్రామాల్లో ప్రజా పాలన నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకోకుండా మిగిలి పోయిన వారు నిర్వహించబోయే గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. కాగా, శుక్రవారం నాటితో మండలంలో ప్రజా పాలన గ్రామసభలు ముగిశాయి. ఏడు రోజుల పాటు 21 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి అధికారులు, ఉద్యోగ సిబ్బంది దరఖాస్తులను స్వీకరి ంచారు.



జఫర్‌గఢ్ మండలం రఘునాథ్‌పల్లి గ్రామసభలో మాట్లాడుతున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ రాంమూర్తి

ఈ సమావేశాల్లో ఎంపీపీ రడపాక సుదర్శన్, సొసైటీ చైర్మన్ కరుణాకర్‌రావు, మండల స్పెషల్ ఆఫీసర్లు డాక్టర్ మనోహర్, శ్రీనివాస్, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, డిప్యూటీ తహసిల్దార్ హరిప్రసాద్, ఎంఆర్ఐ అనిల్‌కుమార్, సర్పంచ్‌లు బొమ్మినేని శ్రీదేవి పెద్దిరెడ్డి, లక్ష్మీ స్వామినాయక్, నీరజారెడ్డి, ఎంపీటీసీ వెంకటస్వామి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా మహాపడిపూజ

కొడకండ్ల, జనవరి 5 : మండలకేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం రాత్రి ప్రముఖ గురుస్వామి వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప మాలధారులు వైభవోపేతంగా మహాపడిపూజ నిర్వహించారు. భారీ ఏర్పాట్ల మధ్య ఏర్పాటు చేసిన ఈ పడిపూజలో వందలాది మంది అయ్యప్ప స్వాములతో పాటు వేద పండితులు పాలకుర్తి గౌతం సిద్ధాంతి, దూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిండిపోలు దక్షిణామూర్తి, గురుస్వాములు దేవగిరి సునీల్, రేణిగుంట శివశర్మలు ముఖ్యఅతిధు లుగా పాల్గొన్నారు. వేదమంత్రాల మధ్య అయ్యప్పస్వామికి పెద్దఎత్తున పంచామృత అభిషేకం, ఫలాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించారు. గురుస్వాముల అయ్యప్ప భజనలు, పాటలతో ఆద్యంతం కన్నుల పండువగా తెల్లవారుజామున 2 గంటల వరకు కొనసాగింది. ఇదే సందర్భంగా కొడకండ్లలో ఫిబ్రవరి 14న శంకుస్థాపన చేసి నూతనంగా నిర్మించనున్న శ్రీ అయ్యస్వామి దేవాలయ నిర్మాణానికి నిధుల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసునూరి మధుసూదన్, మార్కెట్ చైర్మన్ పేరం రాము, మసురం వెంకట నారాయణ, దోర్నం ప్రభాకర్, మౌర్య శర్మ, సాకేత్ శర్మ, వనం మోహన్, మసురం మనోహర్, జ్ఞానేశ్వరాచారి, యాకన్న, మల్లయ్య, సతీష్, మహేశ్, సురేష్, ఉమేష్, అయ్యప్ప మాలధారులు, వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.



అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకం నిర్వహిస్తున్న పండితులు

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

చిలుపూర్, జనవరి 5 : రైతు సంక్షేమానికి రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ జడ్పీటీసీ గుర్రం యాదగిరి అన్నారు. స్థానిక చిలుపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డమీది సురేశ్ నేతృత్వంలో రబీసాగును దృష్టిలో ఉంచుకుని చిలుపూర్ సమీపంలో ఉన్న దేవాదుల పైప్‌లైన్ 46, 49 గేట్‌వాల్వ్‌ల నుంచి వచ్చే గోదావరి జలాలను పీఏసీఎస్ డైరెక్టర్ గుగులోతు ఉమ్లానాయక్‌తో కలిసి శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా గుర్రం యాదగిరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిలుపూర్ గుట్ట మాజీ చైర్మన్ మూల నాగరాజు, నాగరబోయిన శ్రీరాములు, కాసాని బొందయ్య, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గాజుల రజని, మండల ఇన్‌చార్జి తీగల మహేందర్, వేల్పుల గట్టయ్య, జిల్లా కార్యదర్శి మర్రి దుర్గాప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి తౌటి సునిల్, పుట్ట కిరణ్‌రెడ్డి, మంతెన లవన్‌కుమార్, మాదిరెడ్డి యశ్వంత్‌రెడ్డి, ఎడవెళ్లి మల్లారెడ్డి, మామిడాల యాదవరెడ్డి, దేవి తిరుపతి రెడ్డి, దార మహేందర్, జీడి కోర్నెల్, కోల రమేష్, రాజేందర్, శోభ పాల్గొన్నారు.



చిలుపూర్ సమీపంలో 49వ గేట్‌వాల్వ్ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తున్న స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ జడ్పీటీసీ యాదగిరి

మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ నియామకం

● ఆశావహులు అధికంగా ఉండడంతో 20 మందికి అవకాశం ● నాలుగు నెలల పరిమితితో జంబో కమిటీ ఏర్పాటు

చేర్యాల, జనవరి 5 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయ పునరుద్దరణ కమిటీ ఎట్టకేలకు నియామకమైంది. జనగామ నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిణామాల వలన కమిటీ ఏర్పాటుపై ఊగిసలాట నెలకొన్నప్పటికీ ఈ నెల 7న స్వామివారి కళ్యాణం జరగనుండడ ంతో దేవాదాయశాఖ 20మందితో కూడిన జంబో కమిటి ఏర్పాటుచేసింది. శుక్రవారం రాత్రి మెమో నెం. 30360/ఎండోమెంట్-2/ఎ2/2023, ప్రకారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీలో పర్యాటకం లక్ష్మారెడ్డి, కొమ్ము రాజేశ్వరి, అంబాల ఉమారాణి, అల్లం శ్రీనివాస్, పయ్యావుల ప్రవీణ్‌యాదవ్, బోయిని సాయికుమార్, లింగంపల్లి శ్రీనివాస్, ముస్త్యాల దామోదర్, ఎర్రబచ్చలి శ్రీనివాస్, మేడికుంట శ్రీనివాస్, చిరుమల్ల నర్సింహులు, చీపురు భిక్షపతి, కాయిత మోహన్‌రెడ్డి, గడ్డం వీరభద్రప్ప, పాత్య శ్రీనివాస్, తాళ్లపల్లి రమేశ్, కామిడి రమణారెడ్డి, సిపిరి కిరణ్ కుమార్ యాదవ్, బండారు మధుసూదన్, కె. అంజయ్య యాదవ్‌కు ప్రాతినిధ్యం కల్పించారు. పాలనా పరమైన విధాన నిర్ణయాధికారాలు తీసుకునే అవ కాశం లేకపోవడం, కేవలం భక్తుల వసతుల కల్పన, ఆలయాభివృద్ధి పర్యవేక్షణ చే యడానికి పరిమితం కానుంది. కమిటీ పదవీకాలం నాలుగు నెలలపాటు ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా అతి తక్కువ సమయం ఉండడంతో రెగ్యులర్ కమిటీ ఏర్పాటుకు బదులు పునరుద్దరణ కమిటీని నియమించారు. అంతేకాకుండా పదేళ్లపాటు ప్రతిపక్షంలో కొనసాగడంతో ఆశావహుల సంఖ్య అధికంగా ఉండటంతో అసంతృప్తికి గురి చేయకుండా ఏకంగా 20మందికి అవకాశం కల్పించింది. కమిటీలో చోటుకోసం పలువురు మంత్రులు, హైదరాబాద్ కాంగ్రెస్ నేతలతో పైరవీలు చేయడంతో స్వల్పమార్పులు చేసినా అత్యధికంగా జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సూచించినవారికి అవకాశం దక్కింది. సాధారణంగా కమిటీలో అత్యల్పంగా 9, అత్యధికంగా 14మందికి చోటు కల్పించేవారు. కానీ సుమారు 15యేళ్ల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే 20 మందితో మరోమారు జంబోకమిటీ నియామకవడం పట్ల భిన్నాభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సమీపిస్తున్న మల్లన్న కల్యాణ ఘడియలు

● రేపు కొమురవెల్లి మల్లన్న మనువు ● ఏర్పాట్లు పరిశీలించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, జనవరి 5: కోరమీసాల కొమురవెల్లి మల్లన్న పెండ్లిఘడియలు సమీపిస్తున్నాయి. మరికొన్ని గంటలలో ఆలయప్రాంగణంలోని తోటబావి ప్రదేశంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కళ్యాణమంటపంలో మల్లికార్జునస్వామి కేతలమ్మ, మేడలాదేవీలను వివాహమాడనున్నారు. మార్గశిరమాసం చివరి ఆదివారాన్ని పురస్కరించుకుని వీరశైవాగమశాస్త్రం ప్రకారం నిర్వహించే కల్యాణంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న విషయం విధితమే. స్వామివారి కల్యాణానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో పాటు ప్రముఖులు హాజరుకానుండడంతో అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. కల్యాణాన్ని తిలకించేందుకు సుమారు 50 వేలమంది తరలిరానునండంతో ఇక్కట్లు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టారు. నేడు వీరశైవపీ ఠాధిపతి ఉజ్జయిని సద్దర్మ సింహాసనాదీశ్వర వీరశైవ పీఠాధిపతి సిద్దలింగ రాజదేశికేంద్ర శివాచార్య మహా స్వామి కొమురవెల్లికి చేరుకోనున్నారు. ఆయన పర్యవేక్షణలో కల్యాణ కైంకర్యం నిర్వహించనున్నారు. స్వామివారి కళ్యాణానికి ప్రభుత్వం తరఫున లాంచనంగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ కల్యాణ సుముహూర్తానికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు తీసుకురానున్నారు. కాగా కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణ ఏర్పాట్లను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తోటబావి వద్ద సాగుతున్న కల్యాణవేదిక, గ్యాలరీల ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయనవెంట ఎంపీపీ తలారి కీర్తన, జడ్పీటీసీ సిలివేరు సిద్దప్ప, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గీస భిక్షపతి, మాజీ సర్పంచు పడిగన్నగారి మల్లేశం, నాయ కులు జింకల పర్వతాలుయాదవ్, బండమీది కర్ణాకర్ పాల్గొన్నారు. కాగా మల్లన్న కళ్యాణం దృష్ట్యా పటిష్టబం దోబస్తు ఏర్పాటుచేసినట్లు సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించి బందోబస్తు చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు.



కల్యాణ ఏర్పాట్లు పరిశీలిస్తున్న జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

9న 'క్రీస్తుజ్యోతి'లో ఉపన్యాస పోటీలు

జనగామ టౌన్, జనవరి 5: నెహ్రూ యువ కేంద్రం వరంగల్, సీజేబీటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9న 'మై భారత్, విక్సిత్ భారత్ 2047' అంశంపై జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు నెహ్రూ యువ కేంద్ర వరంగల్ యువజన అధికారి చింతల అన్వేశ్ శుక్రవారం ప్రకటించారు. 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులని, తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో రాణించిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని వివరించారు. వివరాలకు 93908 85863 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

భార్యపై దాడి చేసిన భర్త అరెస్ట్

బచ్చన్నపేట, జనవరి 5: కత్తిపీటతో భార్యపై దాడి చేసి గాయపర్చిన భర్తను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్టు ఎస్ఐ సతీష్ తెలిపారు. శుక్రవారం ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. కొడవటూరు గ్రామానికి చెందిన దండుగుల లక్ష్మీ-నరేష్‌లు భార్యభర్తలు. నరేష్ మద్యానికి బానిసై నిత్యం వేధించేవాడని, గురువారం ఇంట్లో పెట్టిన డబ్బులు కనిపించకపోవడంతో ప్రశ్నించినందుకు లక్ష్మీపై కత్తిపీటతో దాడి చేయగా, గాయలైనట్టు తెలిపారు. కుటుంబ సభ్యులు జనగామ ఏరియా ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. కాగా లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామన్నారు.

నారబోయినగూడెంలో కబడ్డీ పోటీలు

పాలకుర్తి, జనవరి 5 : పాలకుర్తి మండలం నారబోయినగూడెంలో 6, 7 తేదీల్లో సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గ స్థాయి కబడ్డీ క్రీడలను నిర్వహిస్తున్నట్లు సేవాలాల్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కబడ్డీ క్రీడల్లో పాల్గొనే కబడ్డీ క్రీడాకారులకు మధ్యాహ్నం భోజనం సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొన్న విజేతలకు నగదుతో పాటు మెమోంటోలను అందచేస్తామని పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ. 8016 నగదు, ద్వితీయ బహుమతి రూ.6016, తృతీయ బహుమతి రూ. 4016, నాలుగో బహుమతి రూ. 2016 నగదును అందజేయనున్నట్లు తెలిపారు.

నేడు జఫర్‌గఢ్ మండల సభ

జఫర్‌గఢ్, జనవరి 5 : జఫర్‌గఢ్ మండల సర్వసభ్య సమావేశం శనివారం(నేడు) నిర్వహిస్తున్నారు. ఎంపీపీ సుదర్శన్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు జరిగే ఈ మండల సభలో విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయం, పంచాయితీరాజ్, భూ రెవెన్యూ, సాంఘీక, మహిళా శిశు సంక్షేమం, తదితర శాఖలు, సమస్యలపై చర్చించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీధర్‌స్వామి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు విధిగా సమావేశానికి హాజరు కావాలని కోరారు.

మండల సభ వాయిదా

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 5: ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందిన జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డికి సంతాపంగా శుక్రవారం నిర్వహించ తలపెట్టిన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ కందుల రేఖ వాయిదా వేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధరస్వామి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, సర్పంచులు అనుమాల మల్లేషం, కందుల శ్రీలత, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, గండి విజయలక్ష్మి, భూర్ల లత-శంకర్, రజాక్‌యాదవ్, కోఆప్షన్ సభ్యుడు షైపాషా పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

కొడకండ్ల, జనవరి 5 : మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో బైపీసీ మొదటి సంవత్సరం విద్యార్థిని ఆవుల సంజన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణా కబడ్డీ అసోసియేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సంజన రాష్ట్రస్థాయికి ఎంపికైందన్నారు. ఈ నెల 11 నుంచి 14 వరకు సిద్ధిపేట జిల్లా గజ్వేల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఆమె పాల్గొననుందని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సంజనను అభినందించి సన్మానించినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు.

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రారంభం

దేవరుప్పుల, జనవరి 5: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా గత ఏడు రోజులుగా గ్రామాల్లో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో సేకరించిన దరఖాస్తు ఫారాలను శుక్రవారం మండల పరిషత్తు కార్యాయలంలో అధికారులు ఆన్‌లైన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమామహేశ్వర్‌రావు మాట్లాడుతూ ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు ఆన్‌లైన్ ప్రక్రియను ప్రారంభించినట్టు వెల్లడించారు. సేకరించిన దరఖాస్తులన్నింటిని ఆన్‌లైన్ చేస్తామని తెలిపారు.

సమ్మయ్య బృందానికి 'అయోధ్య' ఆహ్వానం

దేవరుప్పుల, జనవరి 5: అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆయోధ్యలోని రామమందిరం ప్రారంభోత్సవానికి మండలంలోని అప్పిరెడ్డిపల్లెకు చెందిన చిందుయక్షగాన కళాకారుడు, కళారత్న, హంస అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య బృందానికి ఆహ్వానం అందింది. ఈనెల 14నుంచి 19వరకు తన బృందంతో కలిసి ఆయోధ్యలో చిందు యక్షగాన ప్రదర్శనలు ఇవ్వనున్నట్టు సమ్మయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయోధ్యలో ప్రదర్శన ఇచ్చే అవకాశం ఆ రాముల వారే కల్పించినట్టుగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. మినిస్ట్రీ ఆఫ్ కల్చరల్, గౌట్ ఆఫ్ ఇండియా, సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగాపూర్ వారికిఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

దేవరుప్పుల, జనవరి 5: దేవరుప్పుల హైస్కూల్‌లో చదివిన 1993-94 సంవత్సరంలో ఎస్ఎస్‌సీ పూర్తి చేసిన విద్యార్థుల్లో చింత ఇస్తారి పేదవాడు కావడంతో అతడి కూతురు శ్రీవాణి వివాహానికి ఆ విద్యార్థులంతా కలిసి పుస్తెమెట్టెలు, బీరు వాను బహూకరించారు. ఈ సందర్భంగా తోటి మిత్రులకు ఇస్తారితో పాటు కుటుంబ సభ్యులంతా కృతజ్ఞతలు తెలిపారు. బుక్కా శ్రీధర్, గుంటిపల్లి యాక య్య, యామ సంతోష్, తీగల శ్రీనివాస్, కోనేటి లక్ష్మయ్య, బుర్ర పద్మ, స్వర్ణలత పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జనవరి 5: రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును శనివారం స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే బోనగిరి ఆరోగ్యం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ పీసీసీ నాయకుడు బోనగిరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరూ దరఖాస్తు చేసుకోవాలి

పాలకుర్తి, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాఘవాపురం, కిష్టాపురం గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు ముగిశాయి. ఈ సందర్భంగా ఎంపీపీ నల్ల నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం పథకం కోసం ప్రతి నిరుపేదల కుటుంబాలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారి మొగులప్ప, ఎంపీడీవో అశోక్‌కుమార్, తహసీల్దార్ వెంకటేశం, ఎంపీవో రవికుమార్, కార్యదర్శి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సంపత్‌కుమార్‌ను కలిసిన ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 5: ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింగపురం ఇందిర మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో పార్టీ అభివృద్ధిపై రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాల పై సంపత్‌కుమార్‌తో చర్చించినట్లు ఇందిర తెలిపారు.

పల్లగుట్టలో చింతల చెరువు మత్తడి ధ్వంసం

- బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్

చిలుపూర్, జనవరి 5 : మండలంలోని పల్లగుట్ట పరిధిలోని చింతల చెరువు మత్తడిని గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీంతో నీళ్ళు వృధాగా పోతున్నాయి. రబీ సాగులో భాగంగా వేసంగి పంటలకు సాగు నీరందించేందుకు గార్లగడ్డ జీపీ సమీపంలో ఉన్న మల్లన్నగండి రిజర్వాయర్ మత్తడి నుంచి అధికారులు నీటిని విడుదల చేస్తారు. ఈ క్రమంలో దిగువన ఉన్న కృష్ణాజీగూడెం పాత చెరువు నుంచి పల్లగుట్ట చింతల చెరువులోకి నీళ్లు చేరి పూర్తిగా నిండిపోయింది. కాగా, చెరువు వెనుక భాగంలో సాగు చేసిన రైతుల పంట పొలాలు మునిగే ప్రమాదం ఉన్నందున గుర్తు తెలియని వ్యక్తులు మత్తడిని ధ్వంసానికి పాల్పడి ఉంటారని పలువురు అనుమానం వ్యక్తం చేశారు. ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

వైభవంగా ధనుర్మాస పూజలు- ఆండాళ్ వ్రతాలు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జనవరి 5: పవిత్ర ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా శుక్రవారం భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ఉదయం నుంచే తరలిరావడంతో ఆలయాల్లో సందడి నెలకొంది. స్టేషన్‌ఘన్‌పూర్ తిరుమల నాథస్వామి ఆలయంలో, శివునిపల్లి పట్టణ శ్రీ వేంకటేశ్వరాలయంలో 20వ రోజు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆండాళ్ వ్రతాలు, అర్చనలు, అభిషేకాలు ఆచరించారు. వేద పండితుల నేతృత్వంలో తిరుప్పావై పాశురాలు, విష్ణు సహస్ర నామాలు పఠించారు. కార్యక్రమాల్లో ఆల య కమిటీ బాధ్యులు గోలి ప్రశాంత్, లక్ష్మి, కలకోట రంగాచారి, యాద శ్రీనివాస్, వి.తి రుమల శ్రీనివాస్, పాలకుర్తి సోమశేఖర్, ఐత సత్యం, గోలి రాజశేఖర్, కె.లక్ష్మినారాయణ, బాలరాజు, రమేష్, వేద పండితులు రఘునాథాచార్యులు తదితరులు పాల్గొన్నారు.